# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 73 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 11 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

### ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

## ఎర్రకోట సమీపంలో

# భారీ పేలుడు..

## 9 మంది మృతి.. పలు వాహనాలు దగ్ధం

- ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద కారులో విస్ఫోటం
- 20 మందికి గాయాలు
- ఘటనాస్థలిలో భయానక వాతావరణం
- ఉలిక్కిపడ్డ దేశ రాజధాని
- రంగంలోకి ఎన్ఐఏ, ఫోరెన్సిక్ దళాలు
- పరిస్థితిపై మోదీ, అమిత్ షా సమీక్ష
- పలు నగరాల్లో రెడ్ అలర్ట్
- ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ..మిగతా 2లో



## పేలుడు ఘటనపై

# అన్ని కోణాల్లో దర్యాప్తు

### కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వేగంగా స్పందించారు. ఈ ఘటనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరుపనున్నట్టు చెప్పారు. 'సాయంత్రం 7 గంటలకు పేలుడు జరిగింది. ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ ట్రాఫిక్స్ సిగ్నల్ వద్ద కారులో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో పలువురు పాదచారులు గాయపడగా, కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు జరిగిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైం బ్రాంచ్, ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ టీమ్‌లు, ఎఫ్ఎస్ఎల్ టీమ్‌లు కూలంకషంగా దర్యాప్తు జరుపుతున్నాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలు పరిశీలించాలని ఆదేశాలిచ్చాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌చార్జితో మాట్లాడాను. వారిరువురూ ఘటనా స్థలి వద్ద ఉన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరుపుతాం. ఆ వివారాలను పబ్లిక్‌కు తెలియజేస్తాం. ఆసుపత్రికి స్వయంగా వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని అమిత్‌షా తెలుసుకున్నారు. దిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన పై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని ..మిగతా 2లో

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

# మరోమారు సుప్రీంకు బిఆర్ఎస్



### గడువులోగా విచారించని స్పీకర్

న్యూఢిల్లీ, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు..మిగతా 2లో

## ఉగ్ర కార్యకలాపాలతో

# నలుగురు డాక్టర్లు అరెస్ట్



- ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం
- 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
- హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్..వారిలో నలుగురు డాక్టర్లు


న్యూఢిల్లీ, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం న్నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ..మిగతా 2లో

## తిరిగి రాని లోకాలకు

# అందెశ్రీ

- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



2లో..

## జూబ్లీహిల్స్‌లో

# ఫేక్ ఓటర్ ఐడీలు!

### ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం అధికార కాంగ్రెస్ పార్టీ జనాలను రకరకాలుగా ప్రలోభ పెట్టే ప్రయత్నాలు చేస్తోందని.. కానీ, ఓటర్లు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ..మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు

# ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు ప్రక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర




బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.కాగా జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి



సీఐటీయూ రంగారెడ్డి జిల్లా 4వ మహా సభల లో నాయకులు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య



కాటేదాన్ లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

## సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య

బుద్వేల్, నవంబరు 10 (నమస్తే ఉదయం) : రంగారెడ్డి జిల్లాలో కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని, కాటేదాన్ లో అనేకమంది వలస కార్మికులు ఉన్నారని, వారికి చెందవలసిన హక్కులను కూడా ఇవ్వడంలో పరిశ్రమల యాజమాన్యాలు విఫలం చెందారని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. కాటేదాన్ లో సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహసభలు సోమవారం ప్రారంభమైనాయి. కాటేదాన్ లో సీఐటీయు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అధ్యక్షతన న్యాయవాది దివంగత గుంటి యాదయ్య పేరుతో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించాయి. ఈ సందర్బంగా న్యాయవాదిగా గుంటి యాదయ్య కార్మిక, కర్షక వర్గాలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాటేదాన్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు. 1979 అంతరాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తు కార్మికుల పొట్టలు కొడుతుందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి గతంలో ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను అమలులోకి తీసుకురావాలన్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెం చాలన్నారు. కనీస వేతనంగా నెలకు రూ. 26వేలు అందజేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు మేలు చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాల కార్మికులకు, ఉద్యోగులకు కార్మిక చట్టాల ప్రకారం రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, కోశాధికారి జి.కవిత, ఉపాధ్యక్షులు జె రుద్రకుమార్, అల్లి దేవేందర్, కీసరి నర్సిరెడ్డి, జగదీశ్, కిషన్, బీసా సాయిబాబా, సహయ కార్యదర్శులు ఎస్ రామ్మోహన్, బ్రహ్మయ్య, స్వప్న, వీరయ్య, సునీత, రాజేంద్రనగర్ సర్కిల్ లోని ఐదు డివిజన్ కమిటీల కన్వీనర్లు వీసీకే భాస్కర్, చుక్క మోహన్, బచ్చలకూర స్వామీ, కాలే రాజు, బి.వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కార్మికులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరిగి రాని లోకాలకు అందెశ్రీ

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే ఉదయం)

మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం
## మరోమారు సుప్రీంకు బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

చేసింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది.

## ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు..

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

## పేలుడు ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు

మొదటి పేజీ తరువాయి...


కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాలని ఆదేశించాం. దిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్‌తో మాట్లాడాను. వారు ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తాం. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం అని అమిత్ షా తెలిపారు. అంతకుముందు ఈ ఘటనపై అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను ఆయనకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను కేంద్ర హెూంమంత్రి ఆరా తీశారు.

## జూబ్లీహిల్స్‌లో ఫేక్ ఓటర్ ఐడీలు!

మొదటి పేజీ తరువాయి...


ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం ఆయన నేతృత్వంలో బీఆర్ఎస్ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తోంది. లక్షకు పైగా చీరలతో పాటు మిక్సీ గ్రైండర్లు పంపిణీ చేస్తోంది. అన్ని వీడియో, ఫోటో ఆధారాలతో సహా ఎలక్షన్ కమిషన్ కి సమర్పించడం జరిగింది. కొంతమంది పోలీస్ అధికారులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారు. అందుకేనేమో ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరాం. సీ విజిల్ యాప్ లో కంప్లైంట్ కూడా ఇస్తున్నాం. ఇంత అధికార దుర్వినియోగం జరుగుతున్నా ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదు. అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని వచ్చాం. సెన్సిటివ్ పోలింగ్ బూతుల్లో కేంద్ర బలగాలను పెట్టాలని, సెన్సిటివ్ బూత్ వివరాలను కమిషన్ కి సమర్పించాం. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూతులకు పంపించకూడదు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఫేక్ ఓటర్ ఐడీలు తయారు చేశారు. ఫేక్ ఐడీ కార్డుల వీడియోను ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరిగింది. మహిళా పోలీస్ అధికారులను, ఆశా, అంగన్వాడి వర్కర్లను అక్కడ నియమించి లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీ గుర్తించిన తర్వాతనే పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరాం.

# జిమ్నాస్టిక్ సబ్ జూనియర్ నేషనల్స్‌లో వైష్ణవి వ్యాస్‌కు గోల్డ్ మెడల్



జిమ్నాస్టిక్స్ చేస్తున్న వైష్ణవి వ్యాస్

కోచ్, అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణి బుద్ద అరుణా రెడ్డి





వైష్ణవి వ్యాస్

బుద్వేల్, నవంబరు 10 (ప్రబాత ఉదయం) : ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్రాజ్ లో జరిగిన సబ్ జూనియర్ నేషనల్స్ జిమ్నాస్టిక్స్ లో నగరానికి చెందిన వైష్ణవి వ్యాస్ గోల్డ్ మెడల్ సాదించింది. వైష్ణవి వ్యాస్ కు రాజేంద్రనగర్ అత్తాపూర్ కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ జిమ్నాస్టిక్ క్రీడాకారిణి బుద్ద అరుణారెడ్డి శిక్షణ ఇస్తున్నారు. వైష్ణవి వ్యాస్ గౌడియ 0 స్కూల్ లో 8వ తరగతి చదువుతుంది. ఏడు సంవత్సరాల తర్వాత జిమ్నాస్టిక్స్ లో 13సం వత్సరాల వయస్సు కలిగిన వైష్ణవి వ్యాస్ చూపిన ప్రతిభ నగరానికి పేరు తీసుకువచ్చిందని కోచ్ బుద్ధ అరుణారెడ్డి అన్నారు. ఆమెకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. వైష్ణవి వ్యాస్ వాల్దిం గ్ టేబుల్ లో స్వర్ణం, ఫ్లోర్ ఎక్సర్ సైజ్ లో కాంస్యం సాదించిందని బుద్ధ అరుణారెడ్డి తెలిపారు. తన కోచ్ మనోజ్ నేతృత్వంలో వైష్ణవి వ్యాస్ మరింత ఎత్తుకు ఎదుగుతుందని జోస్యం చెప్పారు. వైష్ణవి వ్యాస్ జిమ్నాస్టిక్స్ లో చూపిన ప్రతిభ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.



చిన్న నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

## చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం): చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోరుబావులు చెరువులు, కుంటలు, కాలువలు తదితర వివరాలన్నింటిని పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎఈఓ లు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటినీ ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తహశీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి చిన కోట్యా నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవానీ కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బి ఆంజనేయులు అనారోగ్యంతో మృతి



బుద్వేల్, నవంబరు 10 (నమస్తే ఉదయం ): రాజేంద్రనగర్ సర్కిల్, భవాని కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి ఆంజనేయులు (56) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. రెండు నెలల క్రితం ఆంజనేయులు కు గుండె పోటు రాగా ఆసుపత్రి లో చేర్పించారు. అప్పటి నుంచి ఆయన ఆసుపత్రిలోనే ఉన్నారు. ఆ తరువాత రీహ్యాబిలేటేషన్ సెంటర్ కు మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఆంజనేయులు తుది శ్వాస విడిచారు. ఆయనకు బార్య కామాక్షి, ఇద్దరు కుమార్తె లు ఉన్నారు. ఆంజనేయులు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారు. ఆంజనేయులు మరణవార్త గురించి తెలుసుకున్న భవానీ కాలనీ ప్రజలు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు, ఆయనతో కలసి చదువుకున్న మిత్రులు సంతాపం ప్రకటించారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. అందరితో చనువుగా ఉండే ఆంజనేయులు మరణించారంటే ఊహించ లేకపోతున్నామన్నారు. ఆంజనేయులు అంత్య క్రియలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రేమావతిపేట శ్మశాన వాటికలో జరుగుతాయని బందువులు తెలిపారు.




## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు నేటికి అందని వేతనాలు

బుద్వేల్, నవంబరు 10 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులకు నేటికీ వేతనాలు రాలేదు. దీంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈఎంఐ లు కట్టుకోవాలని, స్కూల్ ఫీజులు చెల్లించాలని, నెలసరి సరుకులు తెచ్చుకోవాల్సి ఉంటుందని, ఇంటి అద్దెలు చెల్లించాలని, 10 వ తేదీ అయినా వేతనాలు ఇవ్వకపోవడంతో తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. ఉద్యోగుల ఖాతాలకు, ఫోన్ నెంబర్లకు ఆధార్, పాన్ నెంబర్లను అనుసంధానం చేయాలనే నిబంధనతో ఈ ఆలస్యం జరిగిందని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ పనులన్నింటిని నెల చివరి కల్లా పూర్తి చేసి మొదటి తేదీన ఉద్యోగులకు జీతభత్యాలు ఇస్తే బాగుంటుందనే వాదన ఉద్యోగుల నుంచి వినిపిస్తుంది. ఈ నెలలో ఇవ్వాల్సిన రూ. 34 కోట్ల జీతభత్యాలకు సంబంధించిన చెక్కు ప్రభుత్వంలో టోకెన్ వచ్చి, ట్రెజరీలో అన్ని పనులు పూర్తయినప్పటికీ, రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి యూనివర్సిటీ ఖాతాలోకి డబ్బు జమ కాకపోవడంతో ఉద్యోగులందరూ నిట్టూర్పు విడిచారు. ఇప్పటికైనా వర్సిటీ ఉన్నతాధికారులు స్పందించి తమకు వేతనాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉగ్ర కార్యకలాపాలతో నలుగురు డాక్టర్లు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడిరచారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్‌వత్‌-ఉల్‌-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడిరచిన వివరాల ప్రకారం అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేయడం ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,**

**జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసి చైర్మన్ శివరాజ్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం): జిల్లా లోని రఘునాథ్ పల్లి మండలం కంచన పల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేస్తున్నారో క్లుప్తంగా మాట్లాడినారు. ఈ సందర్భంగా కంచన పల్లి పాక్స్ పాలకవర్గం, రైతుల కోసం పాక్స్ నూతన భవనం నిర్మాణం కోసం వారు కోరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య సహకారంతో చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. స్థానిక రైతులు ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ని ప్రత్యేకంగా కలిసి మక్కల కొనుగోలు కేంద్రం పాక్స్ పరిధిలోనే ఏర్పాటు చేయాలని కోరగా మక్కల కొనుగోలు కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేయిస్తామని. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పిలిన్ లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటు ఉన్నాయన్నారు. దానితో అక్కడ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కంచన పల్లి పాక్స్ చైర్మన్ అయితే జయ రాములు, డీసీసీ బ్యాంకు ఆడిటర్ ఉమా శంకర్, ఎఈఓ కరుణాకర్, సీఈఓ ప్రశాంత్, రఘునాథ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, పాక్స్ డైరెక్టర్ మూడ ధర్మ నాయక్, కడుదుల విజయ్, పసుల ఏలీయా, మహేష్, వెంకటేశ్వర్లు, చల్ల ధర్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు పర్ష సిద్దేష్, ఎండీ భాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్, బండ కుమార్, నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, శీలం కొండల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోనే సోమాజి, సీనియర్ నాయకులు లోనే రవీందర్ , రంగోజు ఈశ్వరయ్య, కడుదుల హరినాథ్, వల్లాల పురుషోత్తం, గొల్లూరి ఏలీయా, ఓరుగంటి మనోహర్, మదరపు తిజు, బిక్షపతి, శ్రవణ్, వాడపల్లి జానీ, లోనే నితిన్, తాళ్ళపల్లి సందీప్ , రాజు, శ్రీకాంత్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఫుడ్ కాంట్రాక్టర్లను రద్దు చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం)విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఫుడ్ కాంట్రాక్టర్లను రద్దు చేయాలంటూ సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు టిఎన్ఎస్ఎఫ్, పీడీయస్ యు, ఇఫ్టూ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజాన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై విద్యార్థులకు నాసిరకమైన సరుకులు కుళ్ళిపోయిన గుడ్లు, పండ్లు, వివిధ రకాల నాసిరకమైన సరుకులు పంపిణీ చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న కాంట్రాక్టర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామంలో సంక్షేమ బాలుర వసతి గృహంలో సుమారు 50 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి తీవ్రఅవస్థకు గురైతే వార్డెన్ ను మాత్రమే సస్పెండ్ చేశారని వారితో పాటు ఫుడ్ కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పేరు సుభాన్, రాకేష్,హలీమ్ పాష పాల్గొన్నారు.



అందేశ్రీ కి నివాళులు అర్పిస్తున్న కవులు కళాకారులు

## సహజ కవి డాక్టర్ అందెశ్రీ మరణం సాహితి లోకానికి తీరని లోటు

**జనగామ కవులు, కళాకారులు**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం): సహజ కవి డాక్టర్ అందెశ్రీ మరణం సాహితి లోకానికి తీరని లోటని జనగామ జిల్లా కవులు, కళాకారులు అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో సహజ కవి డాక్టర్.అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తూ సోమవారం సాయంత్రం జనగామ చౌరస్తాలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని పోరాటం చేశారని, తన కలాన్ని, గళాన్ని విప్పి వలస పాలకుల వెన్నులో ఒనుకు పుట్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన గొప్ప కవి, భౌతికంగా అందెశ్రీ మన మధ్య లేకున్న ఆయన చూపిన బాటలో ముందు పయనించాలని అన్నారు. కవి హృదయం సాహిత్య వేదిక, పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో జి.వై.గిరి పౌండేషన్, జి.కృష్ణ, తెలంగాణ సాహితి సాంబరాజు యాదగిరి, శ్రీశ్రీ కళావేదిక, లగిశెట్టి ప్రభాకర్, అభినందన కల్చరల్ సోసైటీ,అయిలా సోమనర్సింహచారి, వర్కింగ్ కమిటీ పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వేముల సదానందం, తెలంగాణ గౌడ రచయితల సంఘం, గడ్డం మనోజ్ కుమార్, జనగామ రచయితల సంఘం, నక్క సురేష్, గూటం రమేష్, చాపల మహేందర్, విశ్వంభర సాహితి సంస్ద రేణుకుంట్ల మురళీ, గొలుసుల నర్సయ్య, మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, నరేంద్రచారి, పొట్టబత్తిని శైలజ, లతా, శాడ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రికి వినియోగదారుల ఫోరం షాక్

**గర్భిణి మృతికి కారణమైనందుకు కోటి పరిహారం చెల్లించాలని ఆదేశం**

నల్లగొండ నవంబర్ 10(నమస్తే ఉదయం):నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యానికి నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం బిగ్ షాక్ ఇచ్చింది. ఓ మహిళకు నిర్లక్ష్యంగా వైద్యం చేసి, ఆమె ప్రాణాలు బలిగొన్న కేసులో బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని ఆదేశించింది. నెల రోజుల్లో ఆ డబ్బు చెల్లించకపోతే 9శాతం వడ్డీతో ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతిని 2018 జులై 9న డెలివరీ కోసం కుటుంబ సభ్యులు నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. జులై 13 రాత్రి ఆమెకు సర్జరీ చేసిన వైద్యులు.. రెండు సార్లు మత్తు మందు ఇవ్వడంతో వైద్యం వికటించి.. 14న స్వాతి మృతి చెందారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు సినిమా రేంజ్‌లో సీన్ క్రియేట్ చేసి.. తమ తప్పులేదని నిరూపించు కునేందుకు ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా.. పలుమార్లు విచారణ చేపట్టిన ఫోరం తాజాగా తీర్పు వెలురించింది.



ప్రజావాణిలో ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## స్పెషల్ డ్రైవ్‌తో దరఖాస్తులను పరిష్కరించండి

**ఈ నెల 13 న కలెక్టరెట్ ఉద్యోగులకు, మీడియా కి మెడికల్ క్యాంపు**

**ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను సందర్శించండి**

**పర్యవేక్షణ నిరంతరం ఉండాలి..**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (నమస్తే ఉదయం): ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 94 ప్రజల సమస్య ల పైన వినతులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వీకరించారు. అనంతరం వివిధ అంశాల మీద జిల్లా అధికారులతో కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు పెండింగ్ లేకుండా అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి లో పరిష్కరించాలన్నారు. ఈ నెల 13 వ తేదీన కలెక్టరెట్ లోని ఉద్యోగులందరికి, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా వారికి కలెక్టరెట్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ ఉంటుందని, దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోళ్లు జరగడం తో పాటు, అన్ని రిజిస్టర్ ల నిర్వహణ సవ్యం గా ఉండేలా చూడాలన్నారు. మండల స్పెషల్ అధికారులు వారి పరిధి లో గల పాఠశాల లను అలాగే అన్ని సంక్షేమశాఖ ల అధికారులు వారికి సంబందించిన హాస్టల్ లను సందర్శించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. చలి తీవ్రత మొదలైన నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టిన మెడికల్ క్యాంపుల ను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఎంపీడీఓ లకు ఇందిరమ్మ ఇల్లు,జిల్లా గ్రామీణభివృద్ధి,వివిధ శాఖల కు చెందిన అంశాల మీద వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ట్రైని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, డిఆర్డీవో పీడీ వసంత, కలెక్టరేట్ ఏ ఓ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




కళ్యాణనికి తలంబ్రాలు తీసుకెళ్ళుతున్న ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ

## అంగరంగ వైభవంగా జీడికంటి రాములోని కళ్యాణం

**కోలాహలంగా మారిన ఆలయ ప్రాంగణం**

**శ్రీ జీడికంటి రామచంద్రస్వామి తిరుకళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం): జిల్లా లోని లింగాల గణపురం మండలం జీడికల్ గ్రామంలోని శ్రీ వీరాచల జీడికంటి రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస శుభ సందర్భంగా సోమవారం స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం అశేష భక్తజనవాహిని మధ్యలో అంగరంగ వైభవంగా జరుగగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి తో పాటుగా మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఏలే మూర్తి, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ లు పాల్గొని స్వామి వారి కల్యాణనికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం, ఆలయ కమిటీ డైరెక్టర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సీఐటీయు డిమాండ్**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం)జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని వసతి గృహ కార్మికుల సంఘం(సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయాకర్, ఆనందరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సంతోష్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలో కార్మికులకు 13 నెలల నుండి, బీసీ సంక్షేమ వసతి గృహ కార్మికులకు ఎనిమిది నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. నెలల తరబడి కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉంచితే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల సాంఖ్యకు అనుగుణంగా కార్మికులు లేకపోవడం వల్ల, కొన్నిచోట్ల ఒక్క కార్మికుడే వసతి గృహం మొత్తాన్ని చూసుకుంటూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడ వేతనాలు పెండింగ్లో లేవని కానీ జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రమే ఎస్సీ సంక్షేమ వసతి గృహ కార్మికులకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. సంక్షేమ వసతి గృహాలలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న క్యాటరింగ్ కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికులుగా చేర్చి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సింది పోయి %ూ% వసతి గృహ కార్మికులకు వేతనాల తగ్గించడం సరైనది కాదన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని, వసతి గృహ కార్మికులకు నెల నెల సక్రమంగా వేతనాలు అందజేసేల చర్యలు తీసుకోవాలని,పియఫ్ నెల నెల కార్మికుల ఖాతాలో అందజేసే విదంగా చర్యలు తీసుకోవాలని జిల్లాలో వేతనాల పెండింగ్ గల కారణాలను అధ్యయనం చేసి తక్షణమే కార్మికులకు వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ కార్మికులు రామకృష్ణ దానయ్య పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రంలో వివోఏ రామానుజన్ జరిపిన ఆర్థిక లావాదేవీల కుంభకోణంపై విచారణ చేపట్టాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం)ధరూర్ మండలంలో రేవులపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రం లో నిధులు గోల్ మాల్ పై విచారణ చేపట్టాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ సమాఖ్యలో వీవోఏ గా పనిచేస్తున్న రామానుజన్ గ్రామ మహిళా సమాఖ్య కి రావాల్సిన కమిషన్ మరియు నిధులు మహిళా సమాఖ్య నుంచి వివోఏ గా జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెంటర్లో ఒక్కొక్క సీజన్లో వంద రోజులు 125 రోజులు పనిచేసినట్లు రాసుకొని కొన్ని లక్షల రూపాయలు కాజేసిండని ఆరోపించారు. వడ్ల కొనుగోలు సెంటర్ లో వివిధ రకాల వసతులు కల్పించినట్లు పేర్కొని ఆయన కుటుంబ సభ్యుల పైన మరియు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వారి కుటుంబ సభ్యుల పైన అక్రమంగా ఈ యొక్క గ్రామ మహిళా సంఘానికి రావలసిన దాదాపు 16 లక్షల రూపాయలు నిధులు అక్రమంగా తమ తమ కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్ళించడం జరిగిందన్నారు. వివోఏ రామానుజన్ మహిళా సంఘాలకు సర్వీసు ఇవ్వకుండగా పైరవీలు మార్కెటింగ్ లు చేస్తూ, రైతుల దగ్గర నూటికి రెండు రూపాయల కమిషన్ వసూలు చేస్తూ, ఎవరైనా డబ్బులు ఇస్తే వాళ్లవి వరి ధాన్యం తేమ శాతం (17%) లేకున్న రాత్రికి రాత్రి లారీల్లో వరిధాన్యం లోడ్లు నింపుతూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. వీఓఏ రామానుజన్ మహిళా సంఘాలకు ఎలాంటి పని చేయడం లేదని, కొత్త సంఘాలు, వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. శ్రీనిధి డబ్బులు లెక్క చెప్పడం లేదు. పేరుకు మాత్రమే మహిళా సంఘాల సభ్యులను పెట్టీ అందర్నీ భయపెట్టి రికార్డులు స్టాంపులు చెక్కుబుక్కులు అన్ని ఆయన దగ్గర పెట్టుకొని ఈయనకు కావలసిన విధంగా తీర్మానాలు, రాస్తూ ఫోర్జరీ సంతకాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తక్షణమే విచారించి చర్యలు తీసుకుని మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్నిక జరిపి కొత్త వివోఏ నీ మహిళా సంఘాలు ఎన్నుకునే విధంగా అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాము.

## కాలువలో పడి గురుకుల విద్యార్థి మృతి



నవీన్ కుమార్ ఫైల్ ఫోటో

కొత్తకోట, నవంబర్ 10, (నమస్తే ఉదయం) మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలువలో పడి మృతి చెందిన సంఘటన కొత్తకోట మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాలకు వెళితే, వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఆమడ బాకుల గ్రామం శివారుల్లో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో నవీన్ కుమార్(17) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి బయటికి వెళ్లిన అనంతరం తోటి విద్యార్థులతో నేను కొద్దిసేపటి తర్వాత కాలేజీకి వస్తాను మీరు వెళ్ళండి అని చెప్పాడని తోటి విద్యార్థులు తెలిపారు. కాలేజీకి ఎంతసేపటికి రాకపోవడంతో విద్యార్థులు కాలేజీ యాజమాన్యానికి సమాచారం తెలపగా ఆదివారం చుట్టుపక్కల వెతికిన కళాశాల సిబ్బంది ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం రైతులు పొలం పనులకు వెళ్తున్న సమయంలో కాలువలో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించగా. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. తమ కాలేజీకి చెందిన నవీనకుమార్ గా గుర్తించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే నవీన్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రుల ఆరోపణ. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలి**

**బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి**

**రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలని డీసీపీ కోటిరెడ్డి హెచ్చరిక**



కూకట్ పల్లి, నవంబర్ 10 (నమస్తే ఉదయం)జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటీవల జగద్గిరిగుట్టలో రౌడీషీటర్ దారుణ హత్య దృశ్య సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాలమేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీస్, బాలానగర్ డివిజన్ పరధిలోని సుమారు 20 మంది యాక్టీవ్ రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసినా సమావేశంలో బాలానగర్ డివిజన్ పరధిలోని రౌడీ షీటర్లకు డీసీపీ కోటి రెడ్డి, రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే సిపి అవినాష్ మొహంతి సూచనల మేరకు చట్టపరమైన చర్యలు నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేయటంతోపాటు, బైండోవర్ చేయనున్నట్టు, పాత నేరాలలో పొందిన బెయిల్ ను రద్దుచేయనున్నట్లు తెలిపారు. మంచి ప్రవర్తనతో ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, దానితో పాటు సమాజంలో గుర్తింపు పెరుగుతుందని సూచించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. చెడు నడక కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉ ంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉ పేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉ ండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 20 మంది రౌడీ షీటర్లను డీసీపీ కోటి రెడ్డి ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. అనంతరం బాండ్ పేపర్పై రౌడీ షీటర్ల చట్ట వ్యతిరేక పనులు చర్యలు చేపట్టబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకొని, రూ. 2 లక్షల సొంతపూచి కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల డిఎస్ఐ శ్యామ్ బాబు పాల్గొన్నారు.



## నిరుపేదలకు హోప్ ఆఫ్ హంగర్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి, నవంబర్ 10 (నమస్తే ఉదయం) హోప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ లో నివసించే షేక్ సిరాజ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హోప్ అఫ్ హంగర్ సంస్థ వారి సహకారంతో కార్పొరేటర్ చేతులమీదుగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల చెక్కు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హోంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవికిరణ్, కృష్ణారావు, మీరయ్య, షహీరా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## శంభునికుంటను కబ్జా నుండి కాపాడాలని కలెక్టర్‌కు సిపిఎం వినతి

**కుంటలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలి**

**కుంటను సుందరీకరించాలి .. సిపిఎం డిమాండ్**

పటాన్ చెరు, నవంబర్ 10(నమస్తే ఉదయం): శంభునికుంటను కబ్జాల నుండి కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా సుందరీకరించాలని సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసిన సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం కలెక్టర్ ప్రావీణ్య కు ఇరిగేషన్ ఎస్ఇ జగన్నాథంకు సిపిఎం నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ,బీరంగూడ లోని 765 సర్వే నెంబర్ లో ఉన్న 22 ఎకరాల 11 గుంటల శిఖం భూమిలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయని, వీటిని తొలగించి కుంటను ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరణ చేయాలని సిపిఎం, ప్రజాసంఘాలు చేసిన విజ్ఞప్తికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 1200 సంతకాలు చేశారని చెప్పారు. చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు, ప్రజలు శంభునికుంట ను సుందరీ కరణ చేయాలని,అందంగా తీర్చిదిద్దాలని పెద్ద ఎత్తున కోరుకుంటున్నారని అనడానికి ఇది నిదర్శనం అని అన్నారు.కుంటలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి,కోట్ల విలువ చేసే భూమిని కాపాడాలని,భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చూడాలన్నారు.కుంటలో ఉన్న చెత్తను,పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి,దుర్వాసన, విష జ్వరాల నుండి దోమల భారీ నుండి ప్రజలను కాపాడాలని,కుంట చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయన లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత, సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి,శ్రీనివాస్,రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు ఆత్మహత్య



బుద్వేల్, నవంబరు 10 (నమస్తే ఉదయం) : అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు చెట్టుకు చీర తో ఉ రి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. రాజేం ద్రనగర్ హనుమాన్ నగర్ కు చెందిన దుగ్గన్న కుమారుడు ధనూష్ (22) మానస హిల్స్ లో గల ప్రెస్టీజ్ నిర్వాణ లో పనిచేస్తున్నాడు. రెండు రోజులుగా అతనికి ఆరోగ్యం బాగులేదు. ఆదివారం ఆసుపత్రి కి వెళుతున్నానని ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకు ఇంటికి రాలేదు. కుమారునికి ఫోన్ చేస్తే తీయలేదు. సోమవారం ఉదయం ధనూష్ మిత్రులు అతని కోసం గాలిస్తు హిమాయత్ సాగర్ వద్ద గల తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ రీసెర్చ్ లాబరేటరీస్ ప్రాంతానికి వెళ్లగా నిర్మాణుష్య ప్రాంతంలో ఉన్న చెట్టుకు చీర తో ఉరి వేసుకుని కనిపించాడు. అతని ద్విచక్ర వాహనం టీఎస్ 07 దీ 3648 అదే ప్రాంతంలో పార్కు చేసి ఉంది. గమనించిన మిత్రులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారు అందించారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోసుమార్గం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నా కుమారుని మరణంపై అనుమానాలు ఉన్నాయి : దుగ్గన్న**

తన కుమారుడు ధనూష్ మరణంపై అనుమానాలు ఉన్నాయని దుగ్గన్న వాపోయారు. అసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని వాపోయారు. ఒక అమ్మాయితో మాట్లాడేవాడని తెలిసిందని అన్నారు. ఒక్కడే వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడా.. ఇంకెవరైన వెళ్లారా అని అనుమానాలు వ్యక్తం చేశారు.




## గుమ్మడిదలలో కొనుగోలు కేంద్రం, గోదాంలకు స్థలం కేటాయించండి

**తహసిల్దార్‌కు రైతుల వినతి.**

పటాన్ చెరు,నవంబర్ 10 (నమస్తే ఉదయం): రైతు అవసరాల కోసం కొనుగోలు కేంద్రం, గోదాంల నిర్మాణం చేపట్టాలని గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం కు రైతులు విన్నవించారు. దీంతో రైతుల అభ్యర్థనపై స్పందించిన తహసీల్దార్ పరమేశం గుమ్మడిదల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 109లో సర్వే నిర్వహించి, సుమారు 10 ఎకరాల భూమిని కొనుగోలు కేంద్రానికి మరియు గోదాంల నిర్మాణానికి కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఏవో శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్దుల బాల్ రెడ్డి, పడమటిలక్ష్మారెడ్డి, జయపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.




## వీధి కుక్కల దాడి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**బొల్లారం మున్సిపల్ కమిషనర్ కిషన్**

పటాన్ చెరు నవంబర్ 10(నమస్తే ఉదయం): వీధి కుక్కల దాడి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బొల్లారం మున్సిపల్ కమిషనర్ కిషన్ సూచించారు. వీధి కుక్కల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలు, ముఖ్యంగా పిల్లలు కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.కుక్కల దగ్గరికి వెళ్లొద్దు అని పరిసరాల విషయం లో పరిశు భ్రత పాటించాలని,ఇంటి చుట్టూ, వీధుల్లో చెత్తాచెదారం, ఆహార వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా కుక్క కాటుకు గురైతే కుక్క కరిచిన చోట గాయాన్ని వెంటనే, కనీసం 15 నిమిషాల పాటు సబ్బు, నీటితో బాగా కడగాలని,తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యుడిని సంప్రదించి, యాంటీ-రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని అన్నారు.వీధి కుక్కల సంఖ్య పెరగకుండా జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, ఆపరేషన్లు చేస్తారు అని చెప్పారు.వీధి కుక్కలు ప్రధానంగా ఆహారం కోసం చెత్త మీద ఆధారపడతాయి కాబట్టి ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, మున్సిపల్ వాహనాల్లో మాత్రమే వ్యర్థాలను వేయడం వలన కుక్కల దాడి బెడద నుంచి కాపాడుకోవచ్చు అని కమీషనర్ సూచించారు.



## వైభవంగా ముగిసిన శ్రీ భవానీ శంకర స్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీ సమర్ధ సద్గురు శ్రీ సాయి నాద ద్వాదశ వార్షికోత్సవము**

పటాన్ చెరు, నవంబర్ 10 (నమస్తే ఉదయం): శ్రీ భవాని శంకర స్వామి వారి అష్టమ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఎ బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెబిఆర్ కాలనీలో ఐదు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు అయిన సోమవారం నాడు మూలమంత్రం హోమాలు, నవగ్రహ హోమం, సుదర్శన హోమం, దుర్గ హోమము, జయాది హోమం,మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ కోటనలు, త్రిశూల స్నానం, మహదర్శిర్వచనం, భవాని శంకరుల, సాయి బాబా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ మరియు ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ బాల్ రెడ్డి, కొలన్ రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డిలు సతీ సమేతంగా ప్రత్యేక పుజా కార్యక్రమాలు నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## దైవభక్తిని అందరూ పెంపొందించుకోవాలి

**పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయంలో లక్ష బిల్వార్చన నిర్వహించిన ఎమ్మెల్యే**



పటాన్ చెరు నవంబర్ 10(నమస్తే ఉ దయం): భక్తి భావాన్ని అందరూ అలవరచుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ లోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆ పరమేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉ ండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733